క్లుప్తంగా

కొలువుదీరిన పీర్లు



అంబవరంలో కొలువుదీరిన పీర్లు

కాశినాయన : మండలంలోని అంబవరంలో వెలసిన పెద్దపీరయ్యస్వామి పీర్లచావిడిలో మతసామరస్యానికి ప్రతీక అయిన మొహర్రం పండుగను పురస్కరించుకుని సోమవారం పీఠాధిపతులు మాబువలి, రజిద్‌ల ఆధ్వర్యంలో పీర్లను భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. పీఠాధిపతుల ఆధ్వర్యంలో పీర్లను ప్రతిష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 14వ తేదీన చిన్నసరిగెత్తు, 16వ తేదీన పెద్ద సరిగెత్తు సందర్భంగా పీర్ల ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తామన్నారు. 16వ తేదీ రాత్రి గుండం నిర్వహిస్తామన్నారు. 17వ తేదీన పీర్లు బావికి వెళ్ళడంతో పీర్లపండుగ ముగుస్తుందని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఖాజీపేట : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యాపారం నిర్వహించినా శాఖాపరమైన చర్యలు తప్పవని ఏడీఏ ప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. ఖాజీపేటలోని శ్రీ లక్ష్మి గణేష్ ట్రేడర్స్ లో తనిఖీలను వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతోపాటు బిల్లులు సక్రమంగా లేని కారణంగా తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రమణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదిత్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

బి.కోడూరు : మండలంలోని పాయలకుంట్ల పంచాయతీ సర్పంచ్ నరసమ్మ భర్త రమణ గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం ఉదయం వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యోగానంద రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షురాలు కోడూరు చెన్నమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, బి.కోడూరు సర్పంచ్ మునిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వెంకటసుబ్బయ్య, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, రమణారెడ్డి, కె.వెంకటనారాయణలు.. రమణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుంటామని సర్పంచ్ నరసమ్మకు వారు భరోసా ఇచ్చారు.

బాలికల హాస్టల్ లేక ఇక్కట్లు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరులో బీసీ బాలికల హాస్టల్ లేక పేద బాలికలు ఇబ్బందులు పడుతున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు తెలిపారు. బాలికలతోపాటు వారి తల్లిదండ్రులతో కలసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తహసీల్దారు విద్యాసాగర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బొల్లవరంలోని ప్రైవేటు భవనం కూలిపోవటంతో బాలికలు హాస్టల్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

శివోహం సేవలు ప్రశంసనీయం

ప్రొద్దుటూరు : శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయమని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డా.వరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మురికూటి సూర్యనారాయణరెడ్డి ట్రస్ట్ చైర్మన్, శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురికూటి సూర్యనారాయణరెడ్డి 50 వివాహ మహోత్సవం, 75వ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద సేవ నిర్వహించారు. సుమారు 800 మందికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షులు రాంప్రసాద్‌రెడ్డి, సభ్యులు విష్ణు, నారాయణ, విజయ్‌కుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

అమ్మ పేరిట మొక్క నాటాలి

పోరుమామిళ్ల (అట్లూరు) : ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలని పోరుమామిళ్ళ ఫారెస్టు రేంజ్ అధికారి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన అమ్మ పేరిట ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ళ మండల పరిధిలోని కవలకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేప, నేరేడు, కానుక, రావి, గంగరావి, వెలగ తదితర రకాలకు చెందిన సుమారు 200 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి రమణ, బీట్ ఆఫీసర్ కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, డాగ్ స్క్వాడ్ గురయ్య, సురేష్, పాఠశాల హెచ్ఎం రామలక్ష్మమ్మ, పీఈటీ వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జన హృదయ నేత వైఎస్సార్

- రాజన్న సేవలను కొనియాడిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు : ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలను సోమవారం ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ పెట్టిన పథకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఆరోగ్య శ్రీ పథకం వల్ల ఎంతో మందికి ప్రాణం పోశారన్నారు. అలాంటి మహానేతను మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రరెడ్డి, ఎంపీపీ సానబోయిన శేఖర్‌యాదవ్, రాజుపాళెం వైస్ ఎంపీపీ వెలవలి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ గుద్దేటి రాజారామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గడ్డం సురేష్‌లతోపాటు మున్సిఫల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

■ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్‌లు ఆయిల్ మిల్లు ఖాజా, పాత కోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు వంశీధర్‌రెడ్డి, జిలానీభాషా, సత్యం, కమాల్, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జునప్రసాద్, పిట్టా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

■ మండల పరిధిలోని నంగనూరుపల్లె గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మేకల గోపినాథ్, మంజనాథశర్మ, బేరగాని గంగులయ్య, యాలం శంకర్, చావలి అశోక్, గంగయ్య, పక్కీరుగాళ్ల రామయ్య, చాపాటి భాస్కర్, హరి తదితరులు పాల్గొన్నారు.

■ కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమృతానగర్ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి ఆటో కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ అడుగు జాడల్లో జగన్

పోరుమామిళ్ల (అట్లూరు) : పోరుమామిళ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, యువ నాయకుడు దేవసాని ఆదిత్యారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆలోచనలనే సిద్ధాంతాలుగా చేసుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. అప్పటి నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్ అడుగు జాడల్లోనే అధికారం ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్ జగన్ ప్రజలతోనే ఉన్నారన్నారు. వైఎస్సార్ మొదలు పెట్టిన సంక్షేమ పథకాలకు వైఎస్ జగన్ పూర్తి రూపం ఇవ్వడమే కాకుండా వాటికి మరిన్ని జోడించి వ్యవస్థలో మంచి మార్పులు తీసుకొచ్చారన్నారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని ఏళ్లలో తొలిసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరికాన్ని పారదోలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కళ్లెదుటే కనిపిస్తున్నాయన్నారు. ఈ పథకాలను కేంద్రప్రభుత్వం సైతం ఆదర్శంగా తీసుకోవడంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. దీంతో వైఎస్సార్ జ్ఞాపకాలు చిరస్థాయిలో నిలిచాయని పేర్కొన్నారు.

ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి

దువ్వూరు : దువ్వూరులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి అహర్నిశలు కృషి చేసి, వారి అభ్యున్నతికి బంగారు బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, జిల్లా వ్యవసాయ మండలి మాజీ చైర్మన్ కానాల ఓబుళ కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, నాయకులు కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుళరెడ్డి, పీవీ రమణయ్య నాయుడు, సర్పంచ్‌లు కొట్టె మురళి, మాబు షరీఫ్, మిద్దె రసూల్ గౌస్, ఎంపీటీసీ రఘు తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ప్రభుత్వ మాజీ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు, కార్యక్రమాలతో ఉమ్మడి రాష్ట్ర ప్రజలను రాజశేఖరరెడ్డి సంక్షేమం వైపు నడిపించారని కొనియాడారు. ఆయన అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. అనంతరం వైఎస్ జయంతి కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, మూలే సుధాకర్ రెడ్డి, గుడిపాడు బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, నేట్లపల్లి శివరాం, గోశెట్టి లక్ష్మయ్య, భరత్ కుమార్‌రెడ్డి, ట్రాక్టర్ గౌస్, జేష్ఠాది రవి, వార్డు ఇన్‌చార్జిలు ఖాదర్, షాషా, కరిడి రమణమూర్తి, గోవిందు రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచమల్లు రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

వైఎస్సార్‌సీపీ నాయకుడు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్లు రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థుల మధ్య వైఎస్ జయంతి కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు రాచమల్లు రవిశంకర్‌రెడ్డి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుబ్బరామిరెడ్డి, మణి, లోకా రవి, గోవిందు రవి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మైదుకూరులోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల గల పిల్లల మధ్య రాచమల్లు రవిశంకర్‌రెడ్డి వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

■ మున్సిపాలిటీలోని శెట్టివారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, చంద్రఓబుళరెడ్డి, సిద్ధయ్య, బాలయ్య, శివ, బాషా తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : మండలంలోని కొర్రపాడులో ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర్యనారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, కొండారెడ్డి ట్రాన్స్‌పోర్టు అధినేత, పార్టీ నాయకుడు వెంకటకొండారెడ్డి, గోపాయపల్లె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వెంగళాయపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాసులరెడ్డి, వాసుదేవాపురంలో సర్పంచ్ ఉమా మహేశ్వరరెడ్డి, నాయకులు శివ, బిటి మల్లారెడ్డి, శ్రీను, నాగేశ్వర రెడ్డి, ప్రతాప రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, ఓబుళ రెడ్డి, వెంకట రమణారెడ్డి, కొండారెడ్డి, మోహన్‌లు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలోని లింగాలదిన్నెపల్లె దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సోమిరెడ్డిపల్లె పంచాయతీ వార్డుమెంబర్ తిప్పన నాగార్జున ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. లింగాలదిన్నెపల్లె గ్రామ వైఎస్సార్ సీపీ కార్యకర్తలు లెక్కల బాలిరెడ్డి, భూమిరెడ్డి పిల్ల గంగిరెడ్డి, భూమిరెడ్డి వెంకటరమణారెడ్డి, బోరెడ్డి లక్ష్మిరెడ్డి. వెంకటరెడ్డి, బాలిరెడ్డి, బోరెడ్డి రఘురామిరెడ్డి, భూమిరెడ్డి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

చాపాడు : మండలంలోని పలు గ్రామాలలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాపాడులో ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గుంతచీపాడులో ఎంపీటీసీ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్, అనంతపురంలో జయరామిరెడ్డి, సీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే క్రమంలో స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, జీవీ సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బాలగంగన్న, లక్ష్మీరెడ్డి, వాసుదేవరెడ్డి, జయరాముడు, చిన్నకుళ్లాయిరెడ్డి, కుళ్లాయిరెడ్డి, బత్తల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట : మండలంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సుంకేశుల గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ మరళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. బి.కొత్తపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, త్రిపురవరం మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, సన్నపల్లె మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, పత్తూరు ఎంపీటీసీ రాముడు, దుంపలగట్టు నాయకుడు రెడ్యం కృష్ణారెడ్డి, తవ్వారిపల్లె నాయకుడు అమరేశ్వర్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు జి.సుందర్‌రామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామిలు పేర్కొన్నారు. స్థానిక గుంతపల్లె క్రాస్‌రోడ్డు, ఎన్‌జీవో కాలనీ, బైపాస్ రోడ్డులోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు నాగేశ్వర్ రావు, చెన్నకృష్ణారెడ్డి, రమణారెడ్డి, రమేష్‌బాబు, బిజ్జంరమణ, మౌలాలి, షఫి, రామచంద్రారెడ్డి, సుబ్బరాజ, సాంబశివారెడ్డి, రఘురామిరెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, రఘురామిరెడ్డి, రామచంద్రనాయుడు, రామ్మోహన్, క్రిష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పెంచల్ బాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

■ మండల పరిధిలోని బయనపల్లె వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పెద్దపోలిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, కుప్పాలరమణ, డి.క్రిష్ణారెడ్డి, ఆయా పంచాయతీల నాయకులు రఘురామిరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అట్లూరు క్రాస్‌రోడ్డులో వెలసిన వైఎస్సార్ విగ్రహానికి జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ముడమాల బాలమునిరెడ్డి, మండల కన్వీనర్ మడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనరు మణ్యం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌తో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం రెడ్డిపల్లి, కొండూరు, కుంభగిరి క్రాస్ రోడ్డులలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కుమారి గంగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, శ్యాంసుందర్, లక్ష్మిరెడ్డి, పెంచల్‌రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, రమణయ్య, తిరుపాల్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల (అట్లూరు) : పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం సర్పంచు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రంగసముద్రం ఒకటవ సచివాలయ దగ్గర చిత్తా రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల శ్రీరాములురెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, తులసి సురేష్‌బాబుల సహకారంతో నిర్వహిస్తున్న ఎంటీఎఫ్ క్యాంటిన్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాలప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్, యువనాయకులు చిత్తా గిరిప్రణీత్‌రెడ్డి, శివ, జిల్లి చెండ్రాయుడు, బాలుడు, బాషా, వెంకి, ఖాజ, అస్లాం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

■ పోరుమామిళ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శారదమ్మ, మాజీ మండల అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, రంగసముద్రం సర్పంచు చిత్తా రవిప్రకాష్, యువజన విభాగం నాయకుడు చిత్తా గిరిప్రణీత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు నరసింహులు ముందుగా కేక్ కట్ చేసి వైఎస్సార్ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పలు రకాల పండ్లతోపాటు బ్రెడ్లు పంపిణీ చేశారు.

బి.కోడూరు : బి.కోడూరులో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, అలాగే మేకవారిపల్లెలో సర్పంచ్ రమణమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, పెద్దుళ్ళపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, తుమ్మలపల్లెలో శేషారెడ్డి, రెడ్డివారిపల్లెలో రామలక్ష్మిరెడ్డి, మున్నెల్లిలో మండల ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బి.కోడూరులో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గోపవరం : గోపవరంలో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, పార్టీ నాయకులు ఆర్.గోవిందరెడ్డి, హరికృష్ణారెడ్డి, సాంబశివారెడ్డి, శివారెడ్డి, కలువాయిరమణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, తిరుపాలు, మాజీ సర్పంచ్ టి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కలసపాడు : కలసపాడుతోపాటు రాజుపాలెం, తెల్లపాడు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలసపాడులోని మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఎ.విజయభాస్కర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పులివీరారెడ్డి, షరీఫ్, రాంబాబు, థామస్, బాలుడు, అంకిరెడ్డి, లక్ష్మిరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాశినాయన : నరసాపురంలో జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వైఎస్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రాజుపాళెం మండలం కొర్రపాడులో..



చాపాడులో వైఎస్ విగ్రహం వద్ద..



ప్రొద్దుటూరు మండలం నంగనూరుపల్లెలో..



దువ్వూరులో కేక్ కట్ చేస్తున్న ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి



మైదుకూరు గురుకుల పాఠశాలలో..



బద్వేలు నిరాశ్రయుల వసతి గృహంలో పండ్ల పంపిణీ



పోరుమామిళ్ల మండలం రంగసముద్రంలో..



బద్వేలు రూరల్ పరిధిలో..



బి.మఠం మండలం లింగాలదిన్నెపల్లెలో..



గోపవరంలో..



బద్వేలు ఎన్జీవో కాలనీలో..



ఖాజీపేటలో..



బి.కోడూరులో..



కాశినాయన మండలం నరసాపురంలో..



మైదుకూరు మండలం శెట్టివారిపల్లెలో..



కలసపాడులో..



అట్లూరు క్రాస్ రోడ్డులో..



చాపాడు మండలం గుంతచీపాడులో..

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి

దువ్వూరు : మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ సుగుణశ్రీ అధికారులకు సూచించారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా వారికి న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆలీఖాన్, ఈఓపీఆర్డీ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు వరలక్ష్మి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గోపవరం : పబ్లిక్ గ్రీవెన్స్‌డేలో వచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు పబ్లిక్ గ్రీవెన్స్‌డేలో పాల్గొన్నారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను అధికారులు పరిశీలించారు. స్థానికంగా వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించగలిగితే జిల్లా స్థాయికి వెళ్లే అవకాశం ఉండదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు రోశయ్య, ఎంపీడీఓ రాధాకృష్ణన్, పశువైద్యాధికారి క్రిష్ణవేణి, వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, ఈఓపీఆర్‌డీ హసీనా, ఎంఈఓ రఘురాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ, ఏపీఓ విజయమ్మ పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

పోరుమామిళ్ళ (అట్లూరు) : పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎ.జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్లలోని ఎస్టీయూ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని నరసింగపల్లె తదితర గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు లేనికారణంగా చిన్న పిల్లలు దూరంలో ఉండే ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలలో చేరి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి అంగన్వాడీ కేంద్రాలు లేని చోట ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని ఆయన కోరారు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రొద్దుటూరు : వర్షా కాలంలో ప్రబలుతున్న డయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి మున్సిపల్, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శివప్రసాద్, దినేష్, భరత్ నారాయణ, ఆలీం, హిమబిందు, మౌనిక, పూజిత, హెల్త్ ఎడ్యుకేటర్లు వెంకటేశ్వర్లు, శోభారాణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మెప్మా టీఈ కెజియా జాస్లీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు సహకరించండి

ప్రొద్దుటూరు క్రైం : క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కామనూరు పీహెచ్‌సీ సూపర్‌వైజర్ బీఏ వరప్రసాద్, క్షయవ్యాధి నివారణ పర్యవేక్షకుడు ఉస్సేన్‌బాషా తెలిపారు. కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని సచివాలయాల్లో జరుగుతున్న వయోజన బీసీజీ టీకా కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. బీసీజీ టీకా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణమ్మ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీహెచ్‌ఓ ప్రణీత, ఏఎన్ఎంలు యశోద, రాణి, మాణిక్యమ్మ, ఆశా కార్యకర్తలు బిందు, నాగలక్షుమ్మ, స్వర్ణలత, శ్రీవాణి, సువార్తమ్మలు పాల్గొన్నారు.